# సొంత కొంప

శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

'ఎన్నాళ్లు చూసినా యీ అద్దె కొంపలలో వుండాల్సిందే తనమన అన్నారు. వీళ్ళకుపోసే అద్దె పెటితే యీ పాటికి ఒక కొంపంటూ యేర్పడేదే. ఎన్నాళ్లు బాధపడతాము' అంటూ సాధించగా సాధించగా ఒక పట్టాన ఒక కొంపంటూ యేర్పరచుకొందామనే అభిప్రాయం ఆనందరావుకు కలిగింది. అప్పటినుంచి ఒకటే ఆలోచన. ఇల్లుకట్టిచూడు, పెళ్లి చేసిచూడు అన్నారు కాదండి మరి! తన తార భార్యతార కుదిరేటట్లు చూడాలని ఆరునెలలు ఆలస్యమైనా ఆనందరావు అప్రయత్నంగా అంకయ్యగారి ఆసామికి ఆరువందలు అడ్వాన్సు యిచ్చి ఆశ్వయుజ మాసంలో ఆరుసెంట్లు స్థలము కొన్నాడు. 'ఆనందరావు అత్తగారి తాలూకు అరయకరము అమ్మికొన్నాడు. ఏమన్నా సంపాదించికున్నట్టా' అని అనుకునేవాళ్లు అనుకుంటూనే ఉన్నారు. ఎంతమంది నోళ్లను కట్టేస్తాం కనక! అర్ధాంగి ఆభరణాలకు అవసరం రాలేదు కదా అని కొంతమంది సమాధానపరచుకున్నారు.

ఆ స్థలంమీద నడుస్తుంటే ఆనందరావు అర్ధాంగికి నిజంగా తనయింట్లో నడుస్తున్నట్టు అనిపించింది. ఆనందరావుకు అదో విధమైన నమ్మకం. మన పెద్దవాళ్లు యే విధముగా కట్టారో, ఆ ప్లానులోనే కట్టాలని, వాళ్ళ గౌరవ ప్రతిపత్తులు మిగతా విషయాల్లో నిలబెట్టలేకపోయినా, కనీసం కొంపలోనైనా పూర్వీకులను అనుసరిస్తున్నానని ఆయన సంతృప్తి. అదో విధమైన ఆనందం. దాంట్లో తప్పేముంది. వాళ్ళ పెద్దలు కట్టినయిల్లు పన్నెండుంబాతిక ఈయన యెట్లా కటతాడు! ఆరోజులు అవి. అర్ధరూపాయకు అడ్డెడు బియ్యము యిచ్చిన రోజులు. అయిదురూపాయలు పెడితే వస్తున్నాయిటండి యిప్పుడు. అందాక యెందుకు కలప అడుగు అర్ధరూపాయి. ఇప్పుడు ఆరురూపాయలు. ఎక్కడికేసరో. ఆయన ఆరంభించిన తర్వాత ఆపుతాడు కనకనా! సరే కలప తెచ్చాడు. డాబా వేద్దామనే వుద్దేశం కాదుమరి! కనీసం దూలాలకు కడ్డీలకన్నా కలప వుండద్దూ! తర్వాత తలుపులు తంగేడివి పెట్టినా తంటాలేదు అనుకుని కలప తెప్పించాడు. అప్పుడే అన్నది ముసలమ్మ కలప తెప్పించావు కట్టెలు కొనక్కర్లేదని.

'రూపాయలు పోసి కలప కొన్నది పొయ్యిలోకేటే' అని ఒక్క అరుపు అరిచాడు ఆనందరావు.

శంఖుస్థాపన దగ్గరనుంచి పునాదులు లేచేటంతవరకు వున్న సంతోష సంరంభాలు, దూలాలెత్తే నాటికి లేకపోయె అననే అన్నాడు ఆనందరావు. ఇప్పుడు లేచింది నాయింటి పునాదులు కావు నా పునాదులు అని. దిగులుతో క్రుంగి కృశిస్తున్నాడు. ఇప్పటికే యింత అయితే యింకా ముందు యెంత అవుతుందో అని 'అవగింజలో అర భాగం' కాలేదు. ఆరాటపడతా వెందుకు ఆనందరావు. ఎత్తు ఎత్తావు. ఇప్పుడు అనుకుంటే యేం లాభం అని సర్దుబాటు చేశారు నలుగురుకలసి. మాటలవుతే మన వంతుకాని, డబ్బిచ్చేదెవరండి. ఆనందరావుకు తెలీదూ ఆసంగతి.

'నువ్వు పెట్టిన ప్రేరేపణ చేపితే వింటావా ఒకటేసణుగుడేను కొంపో కొంపో అని' అంటూ ఒకసారి భార్యమీద ఒక విసురువిసిరాడు, అది బంతీలాగ కొట్టుకుంది మళ్ళీ వచ్చి.

'ఆడవాళ్ళమాట వినే ఘటం కాదంటూ

## అర టిక్కెట్టుకొన్న అర్భకుడు

ఏ రైలు ఎప్పుడు వస్తుందో, అసలు వస్తుందో రాదో తెలియని పరిస్థితి ఏర్పడిన ఒకానొక సందర్భంలో, 50 ఏళ్ల పెద్దమనిషి ఒకాయన ఒక రైలు పెట్టెలో ఎక్కి కూర్చొని వున్నాడు. టిక్కెట్ కలెక్టరు వచ్చి అందరి టిక్కెట్లు పరీక్ష చేసి, యీయన దగ్గరకూ వచ్చి టిక్కెట్టు చూపించమని అడిగాడు. ఈయన జేబులోనుంచి ఒక టిక్కెట్టు తీసి ఆ టిక్కెట్టును కలెక్టరు చేతిలో పెట్టాడు. ఆ టిక్కెట్టును చూసీ చూడగానే టిక్కెట్టుకలెక్టరు ఆదిరిపడి—

"ఇదేమిటి? అరటిక్కెట్టు యిస్తున్నారేం? ఇది పదకొండు ఏళ్ల లోపు పిల్లలకే కాని పెద్ద వాళ్లకు చెల్లదని తమకు తెలియదా?" అని అడిగాడు.

"తెలియకేమయ్యా! తెలుసు. టిక్కెట్టు కొనేటప్పుడు నాకు పదేళ్లేకాని, మీ రైలు వచ్చేటప్పటికి మాత్రం యింత 'లేటు' అయింది" అన్నాడు ఆ పెద్ద మనిషి.

# సొంత కొంప

వుంటారు ఇప్పుడు నేను దొరికానేమిటి అన్నది.

'అసలు నువ్వు చెప్పేవంటె నేను యిల్లుకట్టనే కట్టకపోయే వాడిని నాకు తోచింది చేస్తున్నాను అని సమర్థించుకొని గర్వపడ్డాడు. ఎవరి వల్లనయితే యేం కొంపంటూ యేర్పడుతోంది కదా అని సంతోషించింది ఆరణి.

'కొబ్బరికాయ ఆరణాలు సింహ ద్వారం యెత్తేటప్పుడు కొట్టాం కద! ఏమంటావు' అన్నాడు ఆనందరావు.

'రెండుపందలు పెట్టి దూడకొని పలుపు కోసం లోభించాడట' అట్లావుంది. ఎన్ని వందలు పోశాం యింతవరకు యీ ఆరణాలు పట్టుకుంటూ యేమిటి అన్ని దర్వాజాలదగ్గర కొట్టాలిసిందే అని పట్టుపట్టింది. లోపల తనకు అనుమానమేగా! సరే అన్నాడు. కడ్డీలకు దూలాలకు సరిపోయింది తెచ్చిన కలపతూకంగా. ఇక కిటికీలు, తలుపులు, చవకరకం బజార్లో కొనాల్సిందే అనుకుంటున్నాడు ఆనందరావు. ఈ విషంలోకూడ ఆనందరావు భార్య కల్పించుకోవటంవల్ల, ఓచిన్నరకం తుపాను బయలుదేరింది. అది షుమారు ఆరుగంటలదాకవుండి తర్వాత వాతావరణము చల్లబడింది. ఆపూట ఆనందరావు పస్తు. మర్నాడు ఆనందరావు భార్యపస్తు. ఇంట్లో ముసలమ్మ సద్దలేక ఆరెండురోజులు ఆవిడపస్తు.

కట్టేనది కొంతయిన యినపపెట్టెలాగ వుంటె అదెంత బాగుంటుంది. లంకంత కొంపేను, అంతా అతుకులవుతే అదేం వుపయోగం 'అంటూ' వేడిచల్లారిన తర్వాత ఆనందరావుతో భార్య మెల్లిగా అన్నది.

'ఏంచేస్తాం, ఎంతచెట్టుకు అంతగాలి. అనుకున్న దానికి రెట్టింపవుతే మనంమాత్రం యేం చెయ్యగలము' అంటూ సమాధానం చెప్పాడు.

'పోన్లెండి ఏదో కొంపంటూ యేర్పడింది' అన్నది పెదిమిలమీదికి నవ్వురానిస్తూ ఆరణి.

'మొత్తంమీద సాధించావు. నీమూలాననన్నా 'గృహప్రవేశం' అనివింటున్నాం. మనం యింకా పదేళ్లు చిన్న అవుతే బాగుండేది' అంటూ కొంత శృంగారరసంలోకి కూడ దిగాడు ఆనందరావు.

గృహప్రవేశం మాత్రం యేవొడుదుడుకులు లేకుండా హడావడిగానే జరిగిపోయింది. వూళ్లోజనం కూడా చాలా సంతృప్తిచెందారు. భోజనంతోలెండి! అమ్మయ్య యీనాటికి యిల్లంటూ యేర్పడిందని ముక్తకంఠంగా ముగ్గురు అన్నారు.

డాబా అన్న పేరేకాని,వంటిల్లు పెంకుటివసారే ముందువసారా రెల్లా, తాటాకా అని తర్జనభర్జనపడి తాటాకు అని వకనిర్ణయానికి వచ్చారు. ఇంతకీ మధ్యభాగం మాత్రం డాబా. ఇక మీరే ఆలోచించండి. దీనిని పెంకుటిల్లు అనాలో చోపా అనాలో డాబా అనాలో! అసలే అర్థిణీ అందులో గర్భిణి అన్నట్లు అందులో సగంభాగం అద్దెకు. ఇంతకీ మిగిలేది మూడుగదులు అందులో మొదటిది తాటాకుదే.

కిటికీలు నేరేడు మారేడు అన్నట్లు, నేరెడివి పెట్టినా, తలుపులు పెట్టటానికి తాతలు దిగిరావాలనివచ్చింది. ప్రస్తుతం తలుపులులేక పోతేయేం? తర్వాత చూడచ్చు అని సిమెంటు బాపతు ఖాళీబస్తాలకు కరువులేదు కాబట్టి, తలా కటి, ఆసుపత్రిలో కర్టెన్ లాగ తగిలిం


## సి. కె. సెన్ అండ్ కంపెనీ లిమిటెడ్.

1878 నుంచి ఆయుర్వేద ఔషధములు, ఆసవములు, అరిష్టలు, తైలములు, ఘృతములు, దేశీయ ఔషధములు, పరబతులు మొదలైనవి తయారు చేయుచున్న వారు.

## నేత్రామృత

కంటిబాధల తొలగించునది. కంటిమచ్చల తొలగించును. అస్పష్టపు చూపును సరిచేసి, చక్కని చూపు కలిగించును. కంటిలో మంట, దురద పోగొట్టి కండ్లకు తేజస్సు కలిగించును.

## దసన్‌కాంతి చూర్ణము

దంతములు, చిగుళ్లను పటుత్వ పరుచు సువాసన పండ్లపొడి. దంతములమీది మలినమును పోగొట్టి తెల్లగా తళతళ మను నట్లు చేయును. దంతక్షయమును అరికట్టును. చిగుళ్లను గట్టిపరిచి పటుత్వపరుచును.

## జబాకుసుమ్ హౌస్
## కలకత్తా 12.

మందులు సప్లయి చేయు ఏజెంటు: మెస్సర్సు హనుమాన్ డ్రగ్ స్టోర్సు రేపల్లె. గుంటూరుజిల్లా, (మదరాసు.)



అమృతతుల్యమైనది

## అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తినీ. పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలవంటీవి. 30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

### మదనమంజరి ఫార్మసీ

184, చైనాబజారురోడ్డు, మద్రాసు.
ఈశ్వరదాస్ అండ్ కంపెనీ,రాజమండ్రి.
శ్రీనివాస మెడికల్‌స్టోర్సు - విజయవాడ.



## కుట్టుపని స్వబోధిని

TAILORING & CUTTING

50 రూపాయలనుంచి 500 రూపాయలవరకు నెలకు సంపాదించవచ్చును. ఇందు పెక్కువిధములైన డబుల్‌బ్రెస్టు, సింగిల్‌బ్రెస్టు, స్పోర్టింగ్, మిలటరీ యూనిఫారమ్సు మొదలగు కోట్లను ట్రౌజర్లను, నిక్కరు. షర్టు. జాకెట్టులు, రవికెలు. ఫ్రాకుదినుసులు, బనీసులు ప్రత్యేక చిత్రపటములతో సహా లెక్కలనుగూడవేసి స్త్రీలకుగూడ సులభముగ బోధపడునటుల వ్రాయబడియున్నవి. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము.

44 పటములతో 96 పేజీలుగల పెద్ద పుస్తకము ధర 0-12-0 పోస్టుఖర్చులు 0-7-0.

మహారాజా పుస్తకశాల - 12. అరుణాచల మొదలివీధి-మద్రాసు.

# పట్టణం పోకడలు!

ఆ పల్లెటూరి దంపతులు కొడుకుని పట్నం చదువుకు పంపించారు. ఆ కుర్రాడు అక్కడ వుండగా ఎలా వుంటాడో చూడాలని బుద్ధి పుట్టి వాళ్ల తండ్రి జాబు వ్రాశాడు; తాము వుభయులమూ ఫలాని రోజున ఫలాని బండికి పట్నానికి వస్తున్నామని.

కొడుకు వెంటనే సమాధానం వ్రాశాడు. తల్లి తండ్రులు తనను యింత కాలం తరువాత చూడ వస్తున్నందుకు తన కెంతో సంతోషమైందని వ్రాస్తూ, తానా సమయంలో బ్లూ పాంటు, బుష్‌కోటు తొడుక్కొని, క్రాపు పైకి దువ్వి, నల్ల అద్దాల కళ్లజోడు పెట్టుకొని వుంటానని వ్రాశాడు. ఇవన్నీ వ్రాయకపోతే తన తల్లి దండ్రులు తనను గుర్తించటానికి కష్టపడ వలసివస్తుందనీ, అలాటిది తనకు యిష్టం వుండదనీ వివరిస్తూ, తానీ మధ్య యింగ్లీషే కాని యితర భాషలు మాట్లాడటం లేదు కాబట్టి యీ విషయాన్ని కూడా ముందుగా తల్లి తండ్రులకు హెచ్చరిక చేస్తే వారందుకు తరిఫీదు పొందినమీదటే పట్టణానికి రాగలరని ఆశిస్తున్నాననీ వెళ్లబుచ్చాడు.

చాడు. శతకోటి దరిద్రులకు అనంతకోటి వుపాయాలు! ఇక వంటిల్లు పెంకుటిది కాబట్టి యెలుకలకు స్థావరం అయింది. దానికి యెవరేం చేస్తారు! తలుపులన్నీ మొదటే చెప్పాగా అన్నంతపని చేశాడు. తంగేడివి పెట్టి వూరుకున్నాడు. కొన్ని నేరేడివి కూడా వున్నాయి లెండి. తలుపులకు తలుపులకు తలకాయ దూరేటంత సందువుందంటె నమ్మండి. ఎందుకొచ్చిన మాట, కాలం మనకోసం ఆగదు కాదండి. ఎండా కాలం వర్షా కాలం. తలుపులు అంతేగా!

'చస్తున్నామండీ యీ యెలికలతో పగలేతిరుగుతున్నాయి. ఆ అద్దె కొంపలో వున్నన్నాళ్లు యెలిక యెట్లా వుంటుందో చూసి యెరగను, ఇదేం కర్మమో అన్నది భార్య.

'ఇంకా బద్దెదట్టంగా వేస్తే యెలుకలు రావే అని మొత్తుకుంటూ నేవున్నా, యీ పనివాళ్లు డబ్బెత్తి కళ్ళేవాళ్ళే గాని పని చేస్తారుటే; దగ్గరుండి చేయించుకోవాలి గాని, నేను నెత్తీనోరు పెట్టుకొని మొత్తుకుంటుంటే నామాట లక్ష్యపెట్టేదెవరు' అని ముసలమ్మ సాధింపు.

'నమ్మకంగా చేస్తారనుకున్నా గాని యిట్లా చేస్తారనుకోలేదు' అని ఆనందరావు వీపు చరిచినట్లు మాట్లాడాడు.

బావి దగ్గర మాత్రం గచ్చు చేయించాలండి మిగతాది యెట్లావున్నా. ప్రొద్దున్నే లేస్తే మా ఆడవాళ్ళు బావిదగ్గరపడి వుండాలేను. మీకు పుణ్యంవుంటుంది. ఇది చాలఅవసరము, ఆ యింట్లో వున్నన్నాళ్లు, ఆ పళ్లెంలో నేతో మేదాన్ని అనటం భార్య ఆరణి.

'రెండు నోట్లు పెట్టుకుంటే కాని అయ్యే పని కాదు' ఇంటికి బిడ్డకు చెయ్యటం మొదలు పెడితే అంతుంటుందా అన్నాడు సమాధానంగా ఆనందరావు.

'ఆ మాటా నిజమేలెండి అయినా అవసరమైన పనులన్నా చేయిస్తే, తర్వాత యింటికి సున్నం కొట్టించటంఅంటె, కిటికీలకు తలుపులంటె, ముంగుడాబా లాదటం అంటె, నిదానంగా చూసుకోవచ్చు. అలమారకు తలుపులు లేకపోతే యెట్లాగండి. ఏది పెట్టినా నిలవనీయ్యలేదు' అంటూ ఏకరువు పెట్టింది ఆరణి.

'నాయనా చుట్టూ ప్రహారీగోడ అంటూ కట్టించావా వచ్చేది వర్షాకాలమా నాలుగు పాదులు పెట్టుకుంటే నాలుగు కూరలు వస్తాయి యీకరువుకోజుల్లో. లోపల యెట్లావున్నా మరుగంటూవుంటే అదో అందం. ఇట్టే గొడ్లొకివస్తే బజారంతా కనిపిస్తుండె అదివరకు మనమున్న యిల్లు చిన్నదైనా చుట్టూ ప్రహారీగోడ. పెట్టెలాగ వుంది. ఏమంటావు' అటూ ముసలమ్మ చిన్న వుపన్యాసం దంచేసింది.

'సరే శాగానే వుందమ్మా. నేను అదే అనుకుంటున్నాను, ఆ గదిలో వానకురిసే చోటుకొస్త సిమెంటుచేయించాలని...'

'చెప్పావు నాయనా! నేను అదే చెప్పబోతున్నాను. కనీసం వంటిలైనా గచ్చు చేయించు, చచ్చిపోతున్నాం' అన్నది, చేతిలో కర్రపైకి తీస్తూ ముసలమ్మ.

'అవును మామయ్యా, అదివరకు వున్న యింటికి అద్దెయెక్కువ పెట్టినా, చుట్టూ ప్రహారీగోడ, గచ్చు, నూతిదగ్గరపళ్లెం, దొడ్లోపంపూ అన్ని సౌకర్యాలు వున్నాయి; ఏమంటావు?' అన్నాడు వెంకట్రావు.

'అయితే సొంతకొంపకంటె అద్దెకొంపే బాగుందంటావా' అన్నాడు ఆనందరావు ఆశ్చర్యంగా. ★


32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డిఅండ్‌కో., వారి
(రిజిష్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగాది
చికిత్సలకు నేడే సంప్రతించండి.
నకలు మందులు చూసి మోసపోకుడు.
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీసు: రెడ్డి అండ్‌కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం,
మొదలగు పట్టణములలో.